50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..


2లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సంస్థ గత బూత్ కమిటీల ఎన్నిక


2లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 351 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 15 డిసెంబర్ 2024



- గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం
- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
- ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
- గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం
- గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం

# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

**హైదరాబాద్,డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవలే గురుకులాల డైట్? ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్? రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్? డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్? ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నా మన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్‌నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా

వివరాలు 2లో

# ఎట్లుండే...

## తెలంగాణ ఎట్ల అయింది

- ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పిల్లల పోటీ
- గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది.. : కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎట్లు ండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురు కుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీ ఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సం క్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లి దండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్న ట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురు కులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచిం చారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## సినిమా ఎప్పుడూ భావోద్వేగాల

# యుద్ధ భూమే..

- దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది
- అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!




**హైదరాబాద్,14 (పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లా డారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతు న్నారు. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తు న్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లా డుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.తాజాగా బండి సంజ య్ స్పందిం చారు. సినిమా ఎప్పుడూ భావో ద్వేగాల యుద్ధ భూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశార ని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి చెప్పుకొచ్చారు.



# అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

- మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా?
- చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** సినీ నటుడు అల్లు అర్జున్‌పై తమకు ఎలాంటి కక్ష లేదని, అయినా ఆయన కారణంగా ఓ మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా? అని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. చిత్ర పరిశ్రమ చెన్నై నుంచి

వివరాలు 2లో




# నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

- పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
- తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు



**హైదరాబాద్,డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచి ంచారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళ సూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్టులు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

## మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

- తప్పు చేస్తే శిక్షపడాలి: మంత్రి సీతక్క


2లో

# 50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

- ఆరు గ్యారెంటీలపై అడిగితే కేసులు పెడుతున్నారు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి శనివారం సుమారు ?50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. హుజురాబాద్ లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలానికి ?16,21,500 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రశ్నించిన ప్రతిసారీ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలపై అరెస్టులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని హామీ ఇచ్చారు. **చెక్కుల పంపిణీ వివరాలు:** జమ్మికుంట రూరల్: ?1,24,500, జమ్మికుంట టౌన్: 9,64,500, వీణవంక: ?18,95,500, ఇల్లంతకుంట: ?77,000 ప్రజల సమస్యల పరిష్కారానికి నా వంతు సాయం ఎప్పటికీ అందిస్తాను అంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# ప్రమాదంలో గాయపడిన మధుని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజ్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐనవోలులోని పెరుమండ్ల గూడెం గ్రామానికి చెందిన మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బొల్లెబోయిన మధు కి ఇటీవల రోడ్డు ప్రమాదాలలో గాయపడగా శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్ళగా..., అతడు లేనందున ఫోన్ లో పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేకర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, దయాకర్, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలెపల్లి బుచ్చిరెడ్డి, మర్నేని వెంకటేశ్వర రావు, బండి మహేందర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నకరగంటి మోహన్ గౌడ్, ప్రశాంత్, యాకూబ్ పాషా, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ గత బూత్ కమిటీల ఎన్నిక



**పరకాల, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే సంస్థ గత ఎన్నికల్లో భాగంగా.. పరకాల పట్టణంలో శివాజీ శక్తి కేంద్రం ఇన్చార్జి ఆర్పి జయంతిలాల్ శనివారం ఆధ్వర్యంలో 40,43,60 బూత్ కమిటీ సమావేశం జరిగింది. 40వ బూత్ అధ్యక్షులుగా వెనిశెట్టి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా నరసింహ, 43వ బూత్ అధ్యక్షులుగా హేమంత్, ప్రధాన కార్యదర్శిగా నిఖిత్, 60వ బూత్ అధ్యక్షులుగా నర్సింగారావు, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జయంతి లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వార్త బిక్షపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజభద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్న జంగారెడ్డి, బూత్ నాయకులు గోపి, కర్ణాకర్, బ్రాహ్మణ చారి, ఈశ్వర్, రంజిత్, రాజకుమార్, పవన్, సాయి, వాసు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44 మరియు 46 డివిజన్ల పరిధిలో సుమారు రూ. 4కోట్ల 80 లక్షల నిధులతో స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం, సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయ కుల మాయ మాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096 107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసు కువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తా మన్నారు.ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా, నర్సంపేట డివిజన్ ఐఎన్టియుసి -327 నూతన కార్యవర్గం ఎన్నిక..

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కార్మికుల సమస్యల పట్ల చిత్త శుద్ధితో పనిచేసి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(ఐఎన్టియుసి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఐఎన్టియుసి భవన్లో ఉమ్మడి వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లాతో పాటు, నర్సంపేట డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడారు. ఈ నూతన కార్యవర్గంలో ఐఎన్టియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బుచ్చయ్య గౌడ్, కోశాధికారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, అదేవిధంగా నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా సలీం పాషా, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ రంగనాథ్ రెడ్డి, కోశాధికారిగా నరేష్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులు నీలం ఐలేస్, కంపెనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, కంపెనీ కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్? విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్?ఛానల్? ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్? ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్? తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్గ్రేడ్ చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్? వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్? రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

# అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ రావడానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులే కారణమన్నారు.తొక్కిసలాట కారణంగా ఓ పేద మహిళ చనిపోతే చర్యలు తీసుకోవద్దా? అన్నారు. అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగినప్పటికీ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. చట్ట ప్రకారమే అల్లు అర్జున్‌పై కేసు పెట్టారని, అరెస్ట్ చేశారని, ఆ తర్వాత కోర్టు బెయిల్ (మధ్యంతర) కూడా ఇచ్చిందన్నారు. ఏ నటుడిపై కూడా కాంగ్రెస్ పార్టీకి కోపం లేదన్నారు. తమకు సినిమా వారి పట్ల ప్రేమే ఉందన్నారు.సినిమా తారలపై కేసులు అన్నీ చట్టం పరిధిలోనివే అన్నారు. అల్లు అర్జున్‌పై పెట్టిన కేసును కాంగ్రెస్ పార్టీకి ఆపాదించవద్దని కోరారు. దీనిని అధికార పార్టీకి ఆపాదించే ప్రయత్నం తెలంగాణ బీజేపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

# సీఎం రేవంత్‌కు సింధు ఆహ్వానం...

**హైదరాబాద్,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధు తన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సింధు. తన పెళ్లికి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందించారు.



# ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోంది

- ప్రధాని మోదీపై అసదుద్దీన్ ఆగ్రహం
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 చదవాలని ప్రధానికి సూచన

**హైదరాబాద్,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోందని, మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసే స్వేచ్ఛను ఈ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చిందని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కానీ ప్రధాని మోదీ మాత్రం వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను చదువుకోవాలని సూచించారు. ఇంతకీ ప్రధానికి రాజ్యాంగ పాఠాలు చెబుతోంది ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. బలముంది కదా అని వక్ఫ్ ఆస్తులను బలప్రయోగంతో దోచేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ భుజానికి ఎత్తుకున్న జాతీయవాదమనేది సాంస్కృతికపరమైది కాదని... అది మతపరమైనదన్నారు. మసీదుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి... మూకదాడుల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మైనార్టీలు అధికారాన్ని కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని వాపోయారు.

# మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

- తప్పు చేస్తే శిక్షపడాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నామని, తప్పు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని తెలంగాణ మంత్రి సీతక్క అన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే అన్నారు. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లో ఓ జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై మంత్రి స్పందించారు.దాడిలో గాయపడిన జర్నలిస్ట్ వైద్య ఖర్చులను మోహన్ బాబు భరించాలన్నారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమది ప్రజా ప్రభుత్వమని, జర్నలిస్ట్‌లపై దాడులకు చోటు లేదన్నారు. జర్నలిస్ట్‌ల రక్షణకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మోహన్ బాబు కుటుంబంలో వివాదం నేపథ్యంలో ఈ వార్తను కవర్ చేసేందుకు జర్నలిస్టులు జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి వెళ్లారు. ఈ సమయంలో జర్నలిస్ట్‌పై మోహన్ బాబు దాడి చేశారు. ఈ ఘటనలో జర్నలిస్ట్ రంజిత్ గాయపడ్డారు. దీనికి సంబంధించి మోహన్ బాబుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు కొట్టివేసింది.



# సంక్షేమ హాస్టల్స్‌లో ఒకే రకమైన మెను ప్రారంభం






**బయ్యారం, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో హాస్టళ్లు,గురుకుల విద్యార్థులకు కొత్త మెనూ అమలులోకి తీసుకు వచ్చినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలంలోని ఎస్సి,ఎస్టీ,సంక్షేమ గిరిజన ఆశ్రమ పాఠశాలలకు కొత్త మెను పరిశీలనకు స్పెషల్ ఆఫీసర్ లను నియమించారు. పోస్టు మెట్రిక్ బాలుర హాస్టల్ కు డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,బాలికల పోస్ట్ మెట్రీక్ హాస్టల్ కు ఎంఏ ఓ రాంజీ నాయక్,నామల పాడు ఏక లవ్య మోడల్ స్కూల్ లో ఎంపీడీవో విజయ లక్ష్మీ,ఎస్సి హాస్టల్ లో తహాశీల్దార్ బి.విజయ, ఇర్సులాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల కు పిఆర్ ఏఇ అనిల్,ఎస్టీ హాస్టల్ (బాలురు)లో ఎంపిఓ సుబ్రమణ్య స్వామి విద్యార్థుల ఆహార మెను చార్టును ప్రారంబించారు.ఈ సందర్భంగా వంటశాలలను పరిశీలించి విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి స్పెషల్ ఆఫీసర్స్ భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు వారాలకు చార్ట్ ను రూపొందించారన్నారు.నెలలో ఆరు సార్లు నాన్ వెజ్..సర్కార్ హాస్టళ్లలో ఇప్పటి వరకు ప్రతి ఆదివారం మాత్రమే చికెన్ పెడుతుండేవారు.కానీ ప్రభుత్వ హాస్టళ్ల చరిత్రలోనే తొలిసారిగా విద్యార్థులకు మటన్ పెట్టబోతున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా కొత్త మెను ప్రకారం అన్నీ సంక్షేమ హాస్టల్స్ లో ప్రతిరోజు ఇదే మెను అందే విదంగా చూడాలని సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ హాస్టళ్లకు సంబంధించిన వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్ గొప్ప ప్రారంభం..

- ముకుంద జ్యువెలర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతులు







**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొట్టమొదటి జ్యువలరీ ఫ్యాక్టరీ అవుట్ లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ హనుమకొండ లో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శనివారం ముకుంద జ్యువెలర్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమా దంపతులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను ముకుంద జ్యువెలర్స్ ప్రతినిధులు మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ KPHP, కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మం నందు తమ బ్రాంచ్లను ప్రారంభించామని, మేము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు హనుమకొండలో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందని సంస్థ ఎండి నరసింహారెడ్డి తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నిఖితారెడ్డి, కుటుంబ సభ్యులు, ముకుంద జువెలర్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే స్పీకర్ చేతుల మీదుగా వైభవ్ లక్ష్మి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ చౌరస్తా జీపీఎన్ రోడ్డులో ఏర్పాటు చేసిన వైభవ్ లక్ష్మి షాపింగ్ మాల్ ఆదివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని డైరెక్టర్లు వర్రీ లలిత్ ప్రదీప్ కుమార్ లు తెలిపారు శనివారం వరంగల్ జేపీఎన్ రోడ్డులో మీ వైభవలక్ష్మి షాపింగ్ మాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్పీకర్ తో పాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క) అటవీశాఖ మంత్రి కొండ సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజ్, దొంతి మాధవరెడ్డి, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ సారయ్య, మేయర్ గుండు సుధారాణి,స్థానిక కార్పొరేటర్ గాందే కల్పిన పాల్గొన నున్నారని వారు తెలిపారు. సరికొత్త సాంప్రదాయ వస్త్రాలు,మేన్స్,ఉమెన్స్,యత్నిక్స్, కిడ్స్ వేర్ లకు డిస్కౌంట్ అందిస్తున్నామని వారు తెలిపారు. విద్యార్థులకు స్పెషల్ డిస్కౌంట్ అందిస్తున్నామని పదివేల రూపాయల కొనుగోలుపై బంగారు నాణెం అందిస్తున్నామని వారు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు బజాజ్, సూరజ్, సరడ, పి. రిషిత తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝూన్సీ సౌజన్య



**మహబూబాబాద్, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నెహ్రూ సెంటర్ వద్ద జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మహంకాళి.వీరన్న ఆధ్వర్యంలో ఉద్యోగులు తమ సమ్మెలో భాగంగా 9వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝూన్సీ పాల్గొని మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జీతం కంటే జీవితం కోసం, హక్కులు సాధించే వరకు విశ్రమించ కూడదని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు రెగ్యులర్ చెయ్యాలంటే ప్రభుత్వానికి సమయం కావాలనుకుంటే, తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19325 మంది 9 విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగాలకు కావలసిన అర్హతలతో రూల్ అఫ్ రిజర్వేషన్, రోస్టర్ కం మెరిట్, ఇంటర్వ్యూ, రిటన్ టెస్టుల ద్వారా నియమించ బడ్డామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగానైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందో ఆ విధమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సమ్మె కారణంగా రాష్ట్రంలో కాంప్లెక్స్ పాఠశాలలు, ఎంఆర్సీ కార్యాలయాలలో నాణ్యమైన పనులు నిలిచిపోయాయి. అలాగే అన్నీ కేజీబీవీలలో బోధన నిలిపివేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా మానవతా దృక్పథంతో 12 నుండి 18 సంవత్సరాలుగా పేద పిల్లలు చదువుతున్న కెజిబివి పాఠశాలల బలోపేతానికి పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులు కృషి చేస్తున్నారన్నారు.ఈ శ్రమను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే స్పందించి బేసిక్ పే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష న్యాయమైన డిమాండ్లను అధికారంలోకి రాక ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మెలో సేవ్ లాల్ సేన రాష్ట్ర నాయకులు వెంకన్న ,మాల మహనాడు రాష్ట్ర నాయకులు పిల్లి సుధాకర్ ,వివిద ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష టీచింగ్ ,నాన్ టీచింగ్ ,కెజిబివి స్పెషల్ ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




**చిట్యాల, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమనివిద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచిందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు చిట్యాల మండల కేంద్రంలో బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు హాజరై పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృడ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు.ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ.మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్. బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్. దెబ్బేట అనిల్. నాయకులు పుల్లూరి సతీష్. గుండ రవీందర్. గంగాధరి రవీందర్ శనగరపు మొగిలి.మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారార్ గ్రౌండ్ మెడిటేషన్ యోగ చేసుకునే గద్దె ప్రమదకరంగా వున్న పట్టించుకోని అధికారులు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే ఒక అభ్యర్థి స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన అత్మీయ సమ్మేళనంలో సీనియర్ సిటిజన్స్, మరియు ఎంతోమంది వాకర్స్ కూర్చోని మెడిటేషన్. మరియు యోగ చేసుకునే గద్దెను పడగొట్టారు. కానీ నేటికీ ఆగద్దెను తిరిగి నిర్మాణం చెయ్యలేదు. గద్దె యొక్క శిథిలాల ద్వారా ప్రతి రోజు వాకింగ్ చేసే ఎంతో మంది వాకర్స్ కాళ్ళకు దెబ్బలు తగులుతున్నాయి. గద్దెనే నిర్మించలేనివాడు సమాజాన్ని బాగు చేస్తానని బయలు దేరాడు. తను సృష్టించిన సమస్యను తానే పరిష్కారం చెయ్యలేనివాడు ప్రజల సమస్యలను ఏం పరిష్కారం చేస్తాడనీ వాకర్స్ , స్థానికులు చెబుతున్నారు.

ఎస్సారార్ గ్రౌండ్ మెడిటేషన్ యోగ చేసుకునే గద్దె ప్రమదకరంగా వున్న పట్టించుకోని అధికారులు ...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే ఒక అభ్యర్థి స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన అత్మీయ సమ్మేళనంలో సీనియర్ సిటిజన్స్, మరియు ఎంతోమంది వాకర్స్ కూర్చోని మెడిటేషన్. మరియు యోగ చేసుకునే గద్దెను పడగొట్టారు. కానీ నేటికీ ఆగద్దెను తిరిగి నిర్మాణం చెయ్యలేదు. గద్దె యొక్క శిథిలాల ద్వారా ప్రతి రోజు వాకింగ్ చేసే ఎంతో మంది వాకర్స్ కాళ్ళకు దెబ్బలు తగులుతున్నాయి. గద్దెనే నిర్మించలేనివాడు సమాజాన్ని బాగు చేస్తానని బయలు దేరాడు. తను సృష్టించిన సమస్యను తానే పరిష్కారం చెయ్యలేనివాడు ప్రజల సమస్యలను ఏం పరిష్కారం చేస్తాడనీ వాకర్స్ , స్థానికులు చెబుతున్నారు.

## క్రెడిట్ కార్డులు ఇప్పిస్తానని 18 మంది వద్ద దాదాపు 36 లక్షలు కాజేసి పరారయ్యాడు



**జగిత్యాల, టౌన్ డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల, జిల్లాఅతనే క్రెడిట్ కార్డులు ఇప్పిస్తాడు... అవసరం ఉందని కార్డు తీసుకొని స్వైప్ చేసుకుంటాడు...ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు 18 మంది వద్ద దాదాపు 36 లక్షలు కాజేసి పరారయ్యాడు ఓ యువకుడు...జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకోగా బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు.

## మంత్రులకు ఘన స్వాగతం పలికిన చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్..



**చిట్యాల, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలోని భగర్తిపేట రోడ్ వద్ద మంత్రులకు ఘన స్వాగతం పలికిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి.సత్యం. భాగీరథి పేట నుండి కోటంచ వరకు 50 కోట్ల రోడ్డు శంకుస్థాపన చేసిన మంత్రులు దామోదర రాజనర్సింహా మంత్రి శ్రీధర్ బాబు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

## క్రిస్మస్ క్యారల్స్ ప్రారంభం

**మంథని, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారల్స్ ను అట్టహాసంగా ప్రారంభించారు. శనివారం మంథని మండలంలోని ఆరెంద, మల్లారం, శాస్త్రులపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రీస్తు జన్మ ప్రాముఖ్యతను విశ్వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, దూడ మహేష్, మంథని మార్క్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, రామగిరి కుమార్, నాగరాజుతో పాటు పాల్గొన్నారు.



# వారాహి మోటార్స్ EV షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ



**జగిత్యాల, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓల్డ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా వారాహి ఎలక్ట్రానిక్స్ మోటార్స్ (EV)ను ప్రారంభించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్ రమణ ఈ కార్యక్రమంలో BRS పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, వొళ్ళెం మల్లేశం, వొళ్ళాల గంగాధర్ ,బుర్ర శ్రీధర్ గౌడ్ తదిరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలో 31 వ వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్..ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి ,స్థానిక కౌన్సిలర్ అజార్, AE శరన్, ముజీబ్, దుమాల రాజ్ కుమార్, అరిఫ్,అహమ్మద్,, షకీర్, ఫిరోజ్, కుతుబ్,ఖలీం,యసర్,సుభాన్,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించింది

## - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

**టేకుమట్ల, డిసెంబరు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. శనివారం ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి అసంపూర్తిగా మాఫీ చేసిందని కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని చెప్పి తులం బంగారం మాట మరచిందని అదేవిధంగా వికలాంగులకు వృద్ధులకు ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లకు రెట్టింపు ఇస్తామని చెప్పి దాన్ని నేటి వరకు అమలు చేయలేదని ఆరోపిస్తున్నాం. అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా హక్కులు కల్పిస్తామన్న ప్రభుత్వం దాన్ని మూలకు పడేసిందని అధికారంలోకి రాకముందు ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో కలుపుతామన్న ప్రభుత్వం నేటి వరకు దాన్ని రద్దు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపిస్తున్నాం. గతంలో మాదిరిగా మండల జిల్లా రెవిన్యూ కోర్టులను ఏర్పాటు చేయాలని దాంతో భూ సమస్యలు కొంతవరకు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న 2500 ను వెంటనే అమలు చేసి మహిళలకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సంగీరాజు రాజశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇందుర్తిలో జర్నలిస్ట్ ఎండి రఫీకి ఆత్మీయ పౌర సన్మానం...





**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే- ఐజేయు) కరీంనగర్ జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి వాస్తవ్యుడు, నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీకి, ఇందుర్తి గ్రామంలో పార్టీలకతీతంగా ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పిటీసీ, తాజా మాజీ సర్పంచి అందే స్వామి, తాజా మాజీ ఎంపిటిసి అందే చిన స్వామి, సుందరగిరి మాజీ సర్పంచి శ్రీమూర్తి రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతిదేవి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకుడు భీమర లక్ష్మణ్, గ్రామస్థులు, మాజీ ఎంపిటిసి ఆకుల మొగిలి, కాంగ్రెస్ నాయకులు అందే సురేష్, కాంగ్రెస్ నేత సూదగోని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ సిరాజ్ పాషా, సీపీఐ గ్రామ కార్యదర్శి ఉస్మాన్ పాషా, అందే దుర్గయ్య, బీఆర్ఎస్ నేత చింతపుల తిరుపతి, తెలుగుదేశం జిల్లా నాయకులు కుట్ల రవీందర్, అభినందించారు. ఈనెల 11వ తేదీన ఎల్ఎండీ కాలనీలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో అనిల్ కుమార్ జిల్లా ఈసీ(EC) మెంబర్ గా భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఆత్మీయంగా శాలువా కప్పి సన్మానించారు. భవిష్యత్ లో మహమ్మద్ రఫీ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాక్షించారు.

# నలభై శాతం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

- గురుకులాల్లో,సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది
- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి రెసిడెన్సియల్ స్కూల్లో నూతన మెనునూ ఆవిష్కరించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గత ఎనిమిది సంవత్సరాలుగా డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచక గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మంచి పౌష్టికాహారంతో పాటు మంచి కాస్మోటిక్స్ అందించాలని నలభై శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల కళాశాలలో నూతన మెనును నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈసందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడంతో పాటు గురుకులాలలో విద్యార్థుల గురించి క్రీడాకారుల గురించి ఆలోచన చేసి అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని అన్నారు.హాస్టల్లో శుచి, శుభ్రతను పాటించాలని కామన్ మెనూ ప్రకారం విద్యా ర్థులకు ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.పిల్లల తల్లిదండ్రులు గురు కులంలో అందుతున్నటువంటి ఆహార పంపిణీ చూసి,స్వయంగా వాళ్లు ఆహారాన్ని తిని, సంతోషాన్ని వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు. గురుకులాల్లో అనేక వసతులను ఏర్పాటు చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అందరి తరపున నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే తరాల్లో కాబోయే కరదీపికలుగా విద్యార్థులు రాణించాలంటే వారికి మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నటువంటి సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ ప్రపంచ పటంలో దేశాన్ని అగ్ర భాగాన నిలిపేందుకు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు మంచి పౌష్టికారాన్ని అందించి అనేక రకాల వసతులను కల్పిస్తున్నటువంటి సందర్భంలో టీచర్లను సైతం భర్తీ చేసినటువంటి క్రమంలో విద్యార్థులు మంచిగా చదువుకొని వందకు వందశాతం మార్కులు తీసుకురావాలని తాము చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని కలిసిన జగిత్యాల టీఎన్జీవో కార్యవర్గం

**జగిత్యాల, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పుష్పగుచ్చం అందంచి మర్యాదపూర్వకంగా కలవటం జరిగినది.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు మంజూరుపిఆర్సి అమలు, సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలుచేయుట, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు వంటి ఉద్యోగుల ప్రయోజనాల గురించి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవిందర్, సంయుక్త కార్యదర్శులు రాజేందర్, మమత, సుగుణాకర్, మధుకర్, భువనేశ్వర్, హరిప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అన్యాయం
- జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్,ఇటీవల తీసుకొచ్చిన జీవో 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అన్నారు. మండల కేంద్రమైన తిమ్మాపురంలో జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 29వ ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా 50 లో ఎస్సీలకు 16 శాతం ఎస్టీలకు 11% బీసీలకు 25% పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించవారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29ను తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16% కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీనివలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# ఎస్పీ రాంనాథ్ కేకన్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి తిరుపతి చిత్ర పాటలకు పాలాభిషేకం

- గుండ్రాతి మడుగు (విలేజ్)కు చెందిన పత్తి వెంకన్న



**మహబూబాద్ జిల్లా, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంజనీరింగ్ కళాశాలలో సీటు ఇప్పిస్తామంటూ దళారి తీసుకున్న రెండు లక్షల రూపాయలను తిరిగి ఇప్పించి ,లోక్ అదాలత్ లో ఇరువురి కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరింప జేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి తిరుపతి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని జిల్లా కోర్టు ఎదుట చోటు చేసుకుంది.కురవి మండలం గుండ్రాతి మడుగు (విలేజ్ ) కు చెందిన పత్తి వెంకన్న తన కుమారుడికి హైదరాబాదు లోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో సీటు కోసం మేడ్చల్ కు చెందిన కొండల్ రెడ్డి అనే దళారికి 2 లక్షల రూపాయలు ఇచ్చాడు. సీటు ఇప్పించక పోగా తీసుకున్న డబ్బులు కూడా ఇవ్వకపోవడంతో బాధితుడు కురవి పోలీస్ స్టేషన్ లో అతని పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తో ఎస్.ఐ సతీష్ బాధ్యతాయుతంగా వ్యవహరించి దళారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశాడు. ఈ రోజు జిల్లా కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ లో ఇరువురి కక్షి దారుల మధ్య రాజమార్గం ద్వారా డబ్బులను ఇప్పించి కేసును పరిష్కరించాడు.దీంతో ఎస్పీ,న్యాయమూర్తుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించానని బాధితుడు తెలిపారు.

# రాజ్యసభ ఎంపీగా ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

**జగిత్యాల, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా బి.సి సంఘం తరపునకృతజ్ఞతలు తెలిపి అందరికి స్వీట్లు పంచిపెట్టి సంబరాలుజరిపిననాయకులుజగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరిపినారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య మరోసారి ఏకగ్రీవం అయ్యారు. శుక్రవారం రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి నియామకపత్రం అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు తెలియజేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్న జగిత్యాల జిల్లా బీసీ సంఘం నాయకులు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య తనపై నమ్మకం ఉంచి రాజ్యసభ సభ్యులుగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 45 సంవత్సరాలుగా తాను బీసీలకు చేస్తున్న సేవలను గుర్తించి తనకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగాభావిస్తున్నట్లు వెల్లడించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు50%రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదనివివరించారు. దేశ ప్రధాని మోడీ పార్లమెంట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేసామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బి.సి, ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బీసీ సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బి.సి నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, గంగారెడ్డి, భూపెల్లి లక్ష్మణ్, జక్కుల రాజశేఖర్, సంద రమేష్, పోతు ప్రవీణ్, బెజ్జంకి సతీష్, దుమాల గంగారాం, బోనగిరి కిషన్, బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే సర్కార్ లక్ష్యం

**● ఆహార కల్తీకి అవకాశం ఇవ్వం: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** మామకొండూర్విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెను రూపొందించి ఇవాల్టి నుంచి అమలు పరుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక డైట్, కాస్మెటిక్ చార్జీల 40 శాతం మేరకు పెంచడం జరిగిందన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. మెస్ చార్జీలు, కాస్మొటిక్ బిల్లుల పెంపు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం, ఆ మేరకు సీఎం సానుకూలంగా స్పందిస్తూ మెస్ చార్జీలను పెంచిన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించినంత లేనప్పటికీ ప్రభుత్వం సంవత్సరానికి 470 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారాన్ని భరింతాల్లి వస్తున్నదని ఆయన చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను గాఢిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను ఒక్కొక్కటిగా



పరిష్కరిస్తున్నారన్నారు. విద్యార్థుల వసతి గృహాలు, అద్దె భవనాల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు రాష్ట్రంలో, దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తాను కూడా ఈ స్థాయికి వచ్చానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యార్థుల డైట్ మెనూ మార్చిందన్నారు. ప్రభుత్వం డైట్ మెనూలో నిర్ణయించిన మేరకు విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని, అల్పాహారాన్ని అందించాల్సిన బాధ్యత వాటి యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు అపోహలు వీడాలని కలెక్టర్ కోరారు. మంచి ఆహారాన్ని అందిందించే విషయంలో కల్తీ, కలుషితం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకున్నదని ఆమె గుర్తు చేశారు. గతంలో పిల్లలకు అందించే మెనూ ఏంటో కూడా తెలియకుండా పోయిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అందరికీ కనబడే విధంగా మెనూ పట్టిక తయారు చేసిందన్నారు. తమ పిల్లలకు ఆహారం విషయంలోఎటువంటి ఇబ్బందులు కలిగినా తల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు నిర్వహించిన విన్యాసాల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమానంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డీవో శ్రీధర్,మార్కెట్ చైర్మన్ ఓదెలు ఎంఇఓ మధుసూదన్, గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తదితరులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, కోండ్ర సురేశ్, టేకుమల్ల అంజయ్య, సాయిరి దేవయ్య, దేవేంద్ర, వీరస్వామి, వరహాల చారి, జేడీ శ్యాంసుందర్, మాతంగి సహదేవ్, కనుకం కుమార్, వీరస్వామి, నాగిశెట్టి రాజయ్య, నాగిరెడ్డి,తోట శ్రీనివాస్, మండల బక్కారెడ్డి,గుడాల మహేందర్, కనుకం అశోక్, కనకం కుమార్, కొమురయ్య, రేణికుంట బాబు, సంతోష్, సుబాష్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ జవాన్‌కు నివాళులు

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**ఖానాపూరం, డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలం వేపచెట్టు తండా కోమటిపల్లి తండా కి చెందిన. సిఆర్పిఎఫ్ ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్ నాయక్ చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని విధి నిర్వహణలో మృతి చెందడం జరిగింది. వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి అంతిమయాత్రలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఒడీసీఎంఎస్ చైర్మన్ రామ స్వామి నాయక్ మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ జడ్పీటీసీ,మాజీ సర్పంచ్లు పద్మావతి వెంకన్న ఎంపిటిసి లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గురుకుల విద్యార్థులకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం

**● ఇక మెనూ ప్రకారమే: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలోచదువుకుంటున్న విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెనూ ప్రవేశపెట్టిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతీరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నూతన డైట్ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇక నుంచి కామన్ మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహార అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాల విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా విద్యావ్యవస్థ బలోపేతానికి, సమున్నత మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసిందని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ , కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్న సోయి లేకుండా పోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలుచోటుచేసుకోకుండా ఉండేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. స్టోరేజీ లేఅవుట్, కిచెన్ ఫ్లోర్ మేనేజ్‌మెంట్, నిత్యవసర సరకుల నిల్వ, డిస్ట్రిబ్యూషన్, డైనింగ్ ఏరియా మేనేజ్‌మెంట్, ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్‌లతో పాటు ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారించడం, ఆహారంలో ఎలాంటి కలుషితం లేకుండా చూడటం వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించడమే కాకుండా ఆహారం కలుషితం కాకుండా చూడటం, ఆహారం ద్వారా వచ్చే వ్యాధులను నిరోధించడం, బోర్డర్ల వ్యక్తిగత పరిశుభ్రత పై శ్రద్ధవహించడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమానంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు అధికారులు, ప్రజాప్రతిని ధులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఒగ్గ దామోదర్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అనంత రెడ్డి, బొల్లి శంకరయ్య, ముల్కల మల్లేశం, చాడ సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొల్లి రవి, కృష్ణమాచారి, రవీందర్ రెడ్డి, ఎండీ రజాక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సందర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు





**కరీంనగర్, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ హాస్టల్స్ మెనూ, క్యాస్మెటిక్స్ పిల్లలకు పెంచే లాంచింగ్ కార్యక్రమానికి రేకుర్తి గర్ల్స్1 స్కూల్ ప్రిన్సిపాల్ మేడం ఆ హ్వానం మేరకు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ వెళ్లడం పిల్లల పేరెంట్స్ నీ కుడా ప్రిన్సిపాల్ పిలువడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూట్రిషన్స్ ల సలహా తీసుకోని మరి తెలంగాణ మైనారిటీ రెసిడెన్సీల్ స్కూల్స్ లకు మెనూ పెంచడం చాలా గొప్ప ఆలోచన ముఖ్యమంత్రికి తెలంగాణ ముస్లిమ్స్ మైనారిటీ ల పక్షాన కృత్ఞతలు స్కూల్ ని సందర్శించి వంట గది స్టోర్ రూమ్ టాయిలెట్స్ బాత్ రూమ్స్ చూడడం జరిగింది జరిగింది అనంతరం పిల్లలు చేసే వివిధ కార్యక్రమాలను తిలకించడం జరిగింది పిల్లలతో కలసి మధ్యాహ్నం భోజనం చేయడం జరిగినది మెనూ చాలా బాగుంది గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటీ భోజనం టిఫిన్స్ స్నాక్స్ కంటే చాలా బాగుంది అంటూ పిల్లల తల్లి తండ్రులు కుడా చెప్పడం చాలా శతోషం ముఖ్యమంత్రికి అందరూ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్ కొత్తపల్లి మున్సిపల్ కమీషనర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లేయిక్ ఖాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి నేహాల్ అహ్మద్ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కలిముద్దీన్ బాలబాద్రి శంకర్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజీం పాల్గొనడం జరిగింది.

## బస్సులో మర్చిపోయిన బంగారం పర్సు అందజేసిన నర్సంపేట డిపో సిబ్బంది



**నర్సంపేట, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** శనివారం రోజున ఉదయం 11గంటల సమయంలో టీఎస్ 27జడ్0013 ఎక్స్ ప్రెస్ బస్సులో నర్సంపేట శాంతినగర్ కి చెందిన చెల్పూరి పద్మ అనే ప్రయాణికురాలు నర్సంపేట బస్టాండ్ లో హన్మకొండ బస్సు ఎక్కి ఆమెకు ఇంటివద్ద నుండి ఫోన్ రాగానే ఫోన్ మాట్లాడుతూ ఆమె యొక్క పర్సు సీటులో మర్చిపోయి బస్సు దిగింది. బస్సు బయలుదేరిన తర్వాత అది గమనించిన కండక్టర్ సుమలత డిపో మేనేజర్ కి ఫోన్ చేసి బస్టాండ్ ఇంచార్జి డిఎస్ నారాయణకి ఇచ్చింది. ఆమె యొక్క పర్సు కవరు యందు 80వేల విలువగల బంగారు చైను తులం, నగదు 3000వేల రూపాయలు, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు ఉంది. ఆధార్ యొక్క అడ్రెస్ చూసి డిపో సిబ్బంది రవీందర్, రాంబాబు ను ఇంటికి పంపి వారికి తెలియజేయగ ఆమె రోదిస్తూ తన కుమారుడు రఘుతో కలిసి డిపో సెక్యూరిటీ విభాగం వారి వద్దకి వచ్చి డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆదేశాల మేరకు వారి పర్సు, డబ్బులు బంగారం సెక్యూరిటీ కానిస్టేబుల్ దేవేందర్ సమక్షంలో డిపో సిబ్బంది ట్రాఫిక్ సూపర్ వైజర్ సత్యనారాయణ వారికి అందజేయడం జరిగింది.వారు డిఎం కి మరియు డిపో సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు.

## సీనియర్ నేత షబ్బీర్ అలీకు మంత్రి పదవి ఇవ్వాలి

**● కేబినెట్ లో బీసీ ముస్లిం లకే అవకాశం కల్పించాలి ● రాష్ట్ర సంచార ముస్లిం బిసి ఈ సంఘం రాష్ట్ర కోశాధికారి ఎండి.షాదుల్లా**



**రామడుగు,డిసెంబర్14(పీసీ డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో ఎండి షాదుల్లా కాంగ్రెస్ నాయకులు, బిసి ఈ సంఘం కోశాధికారి ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏడాది పూర్తి చేసుకోబోతున్నందున తెలంగాణ సంచార ముస్లిం సంఘం తరపున ప్రత్యేక మా అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ విజయం సాధించడంలో సంచార ముస్లింల తిరుగులేని మద్దతు కీలకపాత్ర పోషించిందని, అధికారం కోసం కాంగ్రెస్ పార్టీకు అండగా నిలిచినందుకు గర్విస్తున్నాము.అయితే, మన ప్రభుత్వం తన పాలనా యాత్రను ప్రారంభించినందున, BC-E సంచార ముస్లింలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం అత్యవసరం. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముస్లింలు ఎంఎల్ఏ లుగా గెలుపొందలేక పోయారు కాబట్టి MLCగా నామినేట్ చేసి మైనారిటీ కోటలో బీసీ ముస్లిం లకు అవకాశం కల్పించాలి,బీసీ లకు అవకాశం ఇచినప్పుడే బీసీ ల సమస్యలు పరిష్కారం అవుతాయి పార్టీ కోసం ఎంతో శ్రమించిన బీసీ ముస్లింనాయకులు రియాజ్ కు అన్యాయమే జరిగింది, MLCగా అవకాశం ఇచ్చి కేబినెట్ లో చోటు లభిస్తుంది అని అందరూ అనుకున్నారు కానీ అంతగా ప్రాధాన్యత లేని గ్రంథాలయ చైర్మన్ గా అవకాశం కల్పించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ ఎంతో అనుభవజ్ఞులు,వారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్ లో మంత్రిగా చేసియున్నారు, మైనారిటీ లలో షబ్బీర్ అలీ తర్వాతే ఎవరైన, అంతటి గొప్ప సీనియర్ నాయకుణ్ణి MLC చేసి కేబినెట్ లో స్థానం ఇవ్వకుండా అవమానించడం మొత్తం బీసీ ముస్లిం లకు ఘోర అవమానంగా భావిస్తున్నాము షబ్బీర్ అలీ కు అనుకూల అంశాలు అనేకం ఉన్నాయి అధిష్ఠానం దృష్టిలో మంచి గుర్తింపు, సీనియారిటీ,బీసీ ముస్లిం కావడం కలిసొచ్చే అంశలు ఉన్నాయికాబట్టి అనుభజ్ఞులు అయిన షబ్బీర్ అలీ ఇప్పటి వరకు పక్కన పెట్టడం భాదకర అంశం గత ప్రభుత్వం డమ్మీ నాయకులకు అవకాశాలు కల్పించడం ద్వారా మైనారిటీ సమాజం కు ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదు మైనారిటీ నాయకులకు ఇమామ్ ఏ జామిన్ లు కట్టించుకోవడానికే మంత్రి ఇచ్చారు, ముస్లింసమాజం చాలా నష్టపోయింది,కాబట్టి కాంగ్రెస్ అధిష్ఠానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయంగా బలమైన బీసీ మైనారిటీ నాయకులకు అవకాశం ఇవ్వాలిలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి బీసీ ముస్లింలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలిఅని అన్నారు.

## ప్రజలతో చెలగాటమాడుతున్న బేకరీలు

**● బాబా సాయి బేకరీపై మునిసిపల్ అధికారుల దాడులు**

**జగిత్యాల, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఔట్ గేటు ఎదురుగా బాబాసాయి బేకరీ పై మున్సిపల్ అధికారులు దాడులుబేకరిలో బూజు పట్టిన కేకులు, బ్రెడ్లు, విక్రయిస్తున్నారనే ఫిర్యాదుతో అధికారులు బేకరీలో సోదాలు చేశారు.కుళ్ళిపోయిన కోడిగుడ్లు, దుర్వాసనతో ఉన్న కేకులు, బేకరీ కి వాడే ఇతర ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకొనిచెత్త ట్రాక్టర్లో పడేశారు.బేకరీ యజమానికి నోటీసు ఇచ్చారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని రోడ్డు ప్రమాదం

**రామడుగు, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** గంగాధర మండలం కరీంనగర్ జగిత్యాల జాతీయ ప్రధాన రహదారి మధుర నగర్ చౌరస్తాలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన 50 సంవత్సరాల నంద%శీ% జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిల కొండ గ్రామానికి చెందిన రాజు అనే ఇరువురికి తీవ్ర గాయాలు కాగా స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు అయితే తీవ్ర గాయాలైన నందం అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# 17న ఎంఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర సదస్సును విజయ వంతం చేయండి: బెజ్జంకి అనిల్ మాదిగ

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జనవరి 27 న " వెయ్యి గొంతులు – లక్ష డప్పులతో..దండోరా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల 17న కరీంనగర్‌లో MRPS తెలంగాణ రాష్ట్ర సదస్సు. నిర్వహిస్తున్నామని వర్గీకరణ జరిగితే విజయోత్సవ డప్పు – లేదంటే అడ్డుకునే వాళ్లకు చావు డప్పు.కరింనగర్ ప్రెస్ క్లబ్లో జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ గారి అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు.జనవరి 27వ తేదీన హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణ కోసం 1000 గొంతుకలు లక్ష డబ్బులు తో మాదిగ దండోరా ప్రదర్శనను నిర్వహిస్తాం అప్పటికే ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తే విజయోత్సవ డప్పులు మోగిస్తాం లేకపోతే వర్గీకరణను అడ్డుకునే వాళ్లకు చావు డబ్బును మోగిస్తాంఎస్సీ వర్గీకరణ సాధనలో అంతిమ పోరాటం మాదిగ కళాకారుల 1000 గొంతులు లక్ష డబ్బులతో జరిగే ప్రదర్శన మాదిగ కళాకారులు కవులు రచయితలే నాయకత్వం వహిస్తారు.ఈ కార్యక్రమంలో MSP రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఇంజం వెనకటస్వామి మాదిగ MSF రాష్ట్ర అధ్యక్షుడు సండే కార్తిక్ మాదిగ గార్లు ముఖ్యధితులుగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి




తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.కొంత మంది మాల ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొత్బలం ఉందని అన్నారు.మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జనవరి 27 న వెయ్యి గొంతిలు ..లక్ష డప్పుల దండోర ప్రదర్శన వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవ డప్పు లేకపోతే చావు డప్పు మోగిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో..రుద్రరాపు రామచందర్ మాదిగ MRPS ఉమ్మడి జిల్లా కోర్డినేటర్బెజ్జంకి అనిల్ మాదిగ MRPS జిల్లా అధ్యక్షులుబోయిని కొమురన్న మాదిగగుండె థామస్ మాదిగ చిలుముల రాజయ్య మాదిగ దండు అంజయ మాదిగ తడగొండ శంకర్ మాదిగ చెంచాల నవీన్ మాదిగ తాంద్ర నర్సన్న మాదిగకాథ మల్లయ్య మాదిగ ఇమ్మడి శ్రీధర్ మాదిగ గంగాధర రవి మాదిగ అలువల సంపత్ మాదిగ ,మట్టెల రవీందర్ మాదిగ, దొబ్బల బాబు మాదిగ పాల్గొన్నారు.

## పి.హెచ్.డి. చైతన్య (డిమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ నుండి కెమిస్ట్రీ ఫ్యాకల్టీ కూర్మ శ్రీమతి ప్రదానం చేయబడింది






**హసన్‌పర్తి, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కుర్మ శ్రీమతి కెమిస్ట్రీ ఫ్యాకల్టీకి తన వినూత్న పరిషధన ను క్యాన్సర్ కణాల మందు లపై విజయవంతం గా చేసినందుకు పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం అయినది అని చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) హైదరాబాద్ ద్వారా డిగ్రీని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. రవీందర్, చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) హైదరాబాద్ వారు తెలిపారు.శుక్రవారం ఇక్కడ ఒక ప్రెస్ నోట్‌లో, రిజిస్ట్రార్ మాట్లాడుతు రసాయన శాస్త్ర రిసెర్చ్ స్కాలర్ కె. శ్రీమతి తన పిహెచ్‌డి థీసిస్ ని "క్వినాక్సాలిన్ యొక్క డిజైన్ మరియు సింథసిస్ లింక్డ్ ఫైవ్ మెంబర్డ్ హెటెరో సైకిల్స్ మరియు వాటి బయోలాజికల్ ఎవాల్యుయేషన్" పేరుతో సమర్పించారని తెలిపారు. ఆమె తన పరిశోధన పనిని లిడా. బి. శ్రీనివాస్, ప్రొఫెసర్, ఆఫ్ కెమిస్ట్రీ విభాగం చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ వారి పర్యవేక్షణలో కొన సాగించారు.ఈమె మూడు క్యాన్సర్ కణ తంతువుల ను నిర్మూలించే మందుల అన్వేషణ లో వారి ఇన్విట్రో యాంటీ క్యాన్సర్ చర్య కోసం సమ్మేళనాలను సంశ్లేషణ చేశారు. కార్యాచరణ ఫలితాలు ప్రామాణిక ఔషధం ఎర్లోటినిబ్ కంటే ఈ నూతన సమ్మేళనాలు మరింత శక్తివంతమైన కార్యాచరణను చూపించాయని సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా ఆమెకు పిహెచ్‌డి లభించడం పట్ల ప్రొఫెసర్ సుందర్ రామ్, ప్రొఫెసర్ క్రిస్టోఫర్ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, ప్రొఫెసర్ నర్సింహ, ప్రొఫెసర్ జగదీష్, ఆమె కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## నూతన బూత్ అధ్యక్షుల ఎన్నిక

- భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణం
- రిటర్నింగ్ ఆఫీసర్ కట్ల రామచంద్రారెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం–2024 నర్సంపేట పట్టణ రిటర్నింగ్ ఆఫీసర్ కట్ల రామచంద్రారెడ్డి సమక్షంలో శక్తి కేంద్ర సహ్యోగుల ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకొని బూత్ కమిటీలను నిర్మించడం జరిగింది. జరిగిన బూత్ కమిటీ ఎన్నికల్లో 148వ బూత్ నుండి అచ్చ దయాకర్.149వ బూత్ నుండి అబ్బరబొయిన రాజు.151వ బూత్ నుండి పొదిల్ల రామ్ చందర్.156వ బూత్ నుండి తప్పెట్ల సతీష్. 161వ బూత్ నుండి కొంకిస విఘ్నేష్ గౌడ్.168వ బూత్ నుండి సూత్రపు సరిత.172వ బూత్ నుండి తౌటం నిశాంత్ వీరందరు భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికల్లో వారిని ఎన్నుకోవడం జరిగింది.



## రజకుల హక్కుల సాధనకై జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలి



**హసన్‌పర్తి, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** రజక ఐక్యతల ఆత్మ గౌరవఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మహా పాదయాత్ర చేస్తున్న రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి ని కలిసిన రజక సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోలేపల్లి రాజు (మైకేల్). ఈ సందర్భంగా పోలేపల్లి రాజు మాట్లాడుతూ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అనగదొక్క బడుతున్న రజకుల్లో ఐక్యతను తీసుకు వస్తూ ఆత్మగౌరవాన్ని సాధించుకొని ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని లక్ష్యంతోనే రజక సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీసీ సామాజిక వర్గంలో సమాజంలో సేవకులంగా పరిగణింప బడుతున్న రజక జాతిని మేలుకోవడంతో పాటు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఐక్యం చేస్తూ రజక ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని లక్ష్యంతో తాను ముందుకు సాగుతున్నానని తెలిపారు. రజక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అట్టడుగుతున్న వర్గంలో ఉన్న రజక జాతిని మేలు కొలుపుతూ పాదయాత్ర ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ మహా పాదయాత్రకు ముందుగా గ్రామ గ్రామాన మండల వారీగా జిల్లాల వారీగా రజక సంఘం కమిటీలను నిర్మాణం చేసుకొని వాటి ద్వారా పాదయాత్ర విజయవంతనికి ముందుకు సాగునట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వివక్షతను గురవుతూ అనునిత్యం నిర్బంధాలకు వెట్టిచాకిరికి లోనవుతున్న రజక జాతి బిడ్డలలో ఐక్యతను నింపే ప్రయాణం త్వరలో ప్రారంభం కాబోతుందని దీనికి రజక జాతి మొత్తం మద్దతు ఇవ్వాలని కోరారు. రాజకీయ పరంగా విద్యా ఉద్యోగ అవకాశాలను మన పిల్లలకు కల్పించేందుకు రజక జాతిని ఐక్యం చేయునట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలలో అవసరమైన చోట ఉద్యోగ నియామకాలలో రజకులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వెనుకబాటు గుర్తైన రజక జాతి పిల్లలకు గురుకుల పాఠశాలలో కూడా వాటా కేటాయించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు దేవాలయాల్లో అవసరమైన చోట రజక ఉద్యోగాలను కేటాయించి అర్హులైన రజకులు నియమించాలని, గీత చేనేత కార్మికుల మాదిరిగా సమాజంలో ఎంత విలువైన సేవ వృత్తిని చేపడుతూ సమాజానికి అన్ని రకాలుగా ఉపయోగపడే రజకులకు కూడా 55 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ అంద జేయడంతో పాటు ప్రతి గ్రామంలో దోబీగాట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు రజక యువతను ప్రోత్సహించే విధంగా ఉపాధి కల్పించే లక్ష్యంతో డ్రై క్లీనింగ్ సెంటర్లకు ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షల రుణ సౌకర్యాన్ని కల్పించి 50% సబ్సిడీ కల్పించాలని కోరారు రజకులను వృత్తి కార్మికులుగా కాకుండా సేవా కార్మికులుగా గుర్తించి భీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు రాబోవు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి రజకులను ఐక్యతను తీసుకురావడంతో పాటు సామాజికంగా ముందంజలో నిలవడానికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో గ్రేడ్ 2 సూపరిండెంట్ హేమలత మత ప్రచారం

**జగిత్యాల, డిసెంబర్14(పీసీడబ్ల్యూన్యూస్):** జగిత్యాల పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ జిల్లా సహ కార్యదర్శి సంతోష్ ఇరువురు మాట్లాడుతూ జగిత్యాల లోని జనరల్ ప్రధాన హాస్పటల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా గత నాలుగు రోజుల నుండి రోగులకు ఇబ్బంది కలిగించే విధంగా పాటలు పెట్టి డాన్సులు కోలాటాలు చేసుకుంటూ అదేవిధంగా సూపరిండెంట్ అయినటువంటి హేమలత విధి నిర్వహణలో ఉండి కూడా కీర్తనలు భజనలు చేపిస్తూ మత ప్రచారం చేస్తూ ఆసుపత్రిలో ఉన్న రోగులను యేసును నమ్ముకుంటే మీకు మంచి జరుగుతుందని చెబుతూ వారిని మతం మారే విధంగా ప్రలోబిస్తున్నది కాబట్టి ఈరోజు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో హేమలతపై కేసు నమోదు చేయాలని పిటిషన్ ఇచ్చారు దానికి సంబంధించినటువంటి వీడియోలు ఫోటోలు ఈ పిటిషన్ లో ఇవ్వడం జరిగిందని అన్నారు పోలీస్ స్టేషన్లోని S H O స్పందించి వారిపై యాక్షన్ తీసుకుంటానని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మామిడాల రాములు నగర ఉపాధ్యక్షుడు తౌటురామచంద్రం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు ACS రాజు బండారి మల్లికార్జున్, బిట్టు, రాజేశ్వర్ రావు,మహేష్ పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థులు అటెండర్ పుష్పనీలా కొడుకు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు



**ములుగు జిల్లా,డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ జిల్లా కేంద్రంలోని దేశాయిపేట్ గ్రామానికి చెందిన అటెండర్ పుష్పలీల చిన్న కుమారుడైన వంశీకృష్ణ దశదిన కర్మకు విచ్చేసిన పూర్వ విద్యార్థులు వారు చదువుకునే సమయంలో పుష్పలీల అటెండర్ గా సేవలందించిందని విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఎంతో శ్రమించింది అనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు ఆమె మీద ఉన్న కృతజ్ఞతతోనే తన చిన్న కుమారుడైన వంశీకృష్ణ మరణించిన సంగతి తెలుసుకొనిరాగి వంశీ కృష్ణ కుటుంబం కు అన్న అయినా రాజేంద్ర ప్రసాద్ దోస్తులు తమ వంతుగా ఆర్థిక సహాయం చేసినారు సత్తు రవీందర్ గూడూరు కిషోర్ సూరపనేని విజయ్ కుమార్ గుండేటి హరికృష్ణ నంద్యాల నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలోని మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి




**జగిత్యాల,డిసెంబర్ 14(పీసీడబ్ల్యూన్యూస్):** జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఏఐటీయూసీ నాయకులు శనివారం ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్న భోజననిర్వాహకులకు నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడందారుణంఅంటూవారుమండిపడ్డారు. ప్రస్తుతం నిత్యవసర ధరలు పెరిగినందున వాటి ప్రకారమే బిల్లులు చెల్లించాలని డిమాండ్చేశారు. బిల్లులు సకాలంలో రాకపోవడంతో అప్పులుచేసి భోజనం తయారు చేస్తున్నామని వారువాపోయారు.

## SDF నిధుల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, డిసెంబర్14(పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణ సుఫా మజీద్ అభివృద్ధి పనులకు గతంలో 4 లక్షలు SDF నిధులు మంజూరు చేయగా నేడు రూ.3,71,288 విలువ గల చెక్కును మజీద్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మజీద్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. నిధుల మంజూరికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల పర్యటన

**జగిత్యాల, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** జగిత్యాల జిల్లాలోని ధరూర్ ఎస్ఆర్ఎస్పీ కాల్వ ఎక్స్ రోడ్ వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం మరియు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు మధ్యాహ్నం 12 గంటలకు ధరూర్ ఎక్స్ రోడ్ నుంచి జగిత్యాల కొత్త బస్ స్టాండ్ వరకు బైక్ ర్యాలీలో పాల్గొనడం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండ వేస్తారు.



# అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదు పుట్ట మధు




**మంథని, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయిలి ప్రసాద్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ వోద్నల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అనేక మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కెసిఆర్ మీద ఎన్ని కేసులు పెట్టాలని నాయకులు ప్రశ్నించారు.ఓడేడు బ్రిడ్జ్ మరియు తాడిచెర్ల భూపాల్ పల్లి రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని పుట్ట మధు మాట్లాడారు కదా పదేళ్లు పుట్ట మధు గాడిదలు కాసిండా అని నాయకులు ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే మేలు జరిగే ఏ పనినైనా మా నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు పూర్తి చేస్తారని తెలిపారు. 80% ఉన్న బీసీల కోసం పోరాటం చేస్తా అంటున్నావ్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నావు కదా ఎంతమంది బీసీలను అభివృద్ధి పదంలోకి తీసుకువచ్చినవ్, ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇపిచ్చినవ్, ఎంతమంది దళితులకు దళిత బంధు, ఎంతమంది బీసీలకు బీసీ బంధు ఇపిచ్చినవ్ అని మేము అడుగుతా ఉన్నాం కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ అయినా నిర్మించినవా అని ఈ సందర్భంగా మేము అడుగుతా ఉన్నాం. వామన్ రావు దంపతులు హత్య కేసులో ఇక్కడున్నటువంటి బీసీ ఎస్సీలను ఉసిగొల్పి జైలు పాలు చేసిన దుర్మార్గుని నువ్వు కాదా పుట్ట మధు అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తా ఉన్నాం. జేఎన్టీయూలో వందల మంది ఎస్సీ ఎస్టీ బీసీలను తొలగించిన నీచ చరిత్ర నీది కాదా పుట్టమధు.నీతి నిజాయితీ గురించి మాట్లాడతావున్నావ్ నువ్వు నీ సతీమణి నీ అల్లుళ్ళు పచ్చని పొలాల మీద మీడుతల దండు పడ్డట్టు మంథని నియోజకవర్గం మీద పడి దోచుకొని దాచుకున్న చరిత్ర నీది గంజి, గట్క, అంబలి అన్నావు ఇప్పుడు రాజగృహ, ఫాం హౌస్ లు, చేపల చెరువులు, వందల ఎకరాల భూములు, వేలకోట్ల ఆస్తులు కూడగట్టుకున్న ఇవన్నీ ఎక్కడి నుండి వచ్చినయి? నువ్వు నీతి నిజాయితీ గురించి మాట్లాడితే మంథని నియోజక వర్గ ప్రజలు నవ్వుతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాం. నువ్వు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మూడుసార్లు ఓడిపోయినవ్ అంటే ఇక్కడున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా నిన్ను వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తా ఉన్నాం. శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో ఈ మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి ఇక్కడున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జీవితాల్లో దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు వెలుగులు నింపుతారని వారి నాయకత్వాన్ని బలపరుస్తూ వారిని గెలిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాం.నువ్వు 2014లో గెలిచిన తర్వాత అనేకమంది బీసీల పైన దాడులు చేసింది నిజం కాదా అనేకమంది ఎస్సీలను హత్యగావించింది నిజం కదా అని ఈ సందర్భంగా అడుగుతూ కులాల మధ్య చిచ్చు రేపుతూ మాట్లాడితే బ్రాహ్మణ సామాజిక వర్గం మీద విరుచుకుపడుతున్నావ్ కులాలు కాదు ఈ ప్రాంతానికి కావాల్సింది అభివృద్ధి కావాలే మా నాయకుడు శ్రీధర్ బాబు గారు విజన్ ఉన్న నాయకుడు మీరు నీ పంథ మారచ్చుకోకుండా ఇలాగే కులాల మధ్యలో చిచ్చు పెడుతూ ఈ ప్రాంతంలో అల్లర్లు చెలరేగే విధంగా మాట్లాడుతున్నారు. పోలీసు వారిని మేము కోరుతున్నాం పుట్ట మధు పైన కేసు నమోదు చేయాలే ఈ ప్రాంతంలో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడని పోలీసు వారిని కోరుతా ఉన్నాం. నువ్వు ఇంకోసారి కులం గురించి మాట్లాడితే ఇక్కడ ఉన్నటువంటి రాష్ట్రంలో ఉన్నటువంటి బ్రాహ్మణులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ మంథని నీ ఇంటిని ముట్టడిస్తామని ఈ సందర్భంగా పుట్టమదు అని హెచ్చరిస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గురుకులాలు అభివృద్ధి

**• పౌష్టికాహారం ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం • మంత్రి సహకారంతో నియోజకవర్గంలో విద్యాలయాల సమస్య తీరుస్తాం • గురుకులాలను చూసి అందరూ గర్వపడుతున్నారు**



**మంథని, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గురుకులాలు అభివృద్ధి జరుగుతుందని, పౌష్టికాహారం ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గంలో విద్యాలయాల సమస్య తీరుస్తమని, గురుకులాలను చూసి అందరూ గర్వంగా ఉన్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నూతన కామన్ డైట్ మెన్ (మెస్ ఛార్జీల పెంపు) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి సురేష్ రెడ్డి, ఏడిప నారసింహుల అంజని మిశ్రా పాల్గొన్నారు. ముందుగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్ అతిథులను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కామన్ డైట్ మెనూ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి పెంద్రి రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల గురించి నిత్యం ఆలోచన చేస్తున్నారని వివరించారు. విద్యార్థులు పౌష్టికం ఆహారం అందుకుంటేనే చదువుపైనా శ్రద్ధ వహిస్తారని, విద్యార్థుల కోసం అనునిత్యం పనిచేసేందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందని ఆమె తెలిపారు. **కామన్ డైట్ మెనూ చాలా సంతోషకరమైన విషయం: ఏడిప అంజనీ మిశ్రా...** ఏడిప అంజని దేవి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల గురించి ఆలోచించి కామన్ డైట్ మెనూ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు ఆమె తెలిపారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను వినియోగించుకోవాలని అమె సూచించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆమె వివరించారు.**డైట్ చార్జీల పెంపు వల్ల పౌష్టికరమైన ఆహారం అందుతుంది: ప్రిన్సిపాల్ శ్రీనాథ్...** ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచడం వలన విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందుతుందని ఆయన తెలిపారు. గతంలో ఉన్నటువంటి డైట్ చార్జీలు, ప్రస్తుతం పెంచిన డైట్ చార్జీలు ఆయన వివరించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు కూడా ప్రభుత్వం పెంచిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్లు చోప్పకట్ల హనుమంతరావు, వికే రవి, భోధన భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ రామానుజన్ ఒలంపియాడ్ టెస్ట్-2024 పోస్టర్ ఆవిష్కరణ




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల డిశంబర్ 22వ తారీఖున ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర్భంగా ట్రినిటీ జూనియర్ కళాశాలు కరీంనగర్ మరియు పెద్దపల్లి వారి ఆధ్వర్యాన పదవ తరగతి విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి కరీంనగర్ మరియు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో గల పాఠశాలలో చదువుతున్న ఎస్ఎస్సి విద్యార్థులకు డిసెంబర్ 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు లెవెల్ –1 పరీక్షను వారివారి స్కూల్స్ లో నిర్వహించడం జరుగుతోంది. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిసెంబర్ 22న రామానుజం జయంతి సందర్భంగా లెవల్–2 పరీక్ష కరీంనగర్ పట్టణంలో గల ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్,ఏసీ బాయ్స్ క్యాంపస్ మరియు ఏసీ గర్ల్స్ క్యాంపస్ నందు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది. లెవెల్–2 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిసెంబర్ 25న ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్ నందు బహుమతి ప్రధానం నిర్వహించడం జరుగుతుంది. మొదటి బహుమతి 10000 రూపాయిలు, రెండవ బహుమతి7500 రూపాయలు, మూడో బహుమతి 5000 రూపాయలు, నాలుగో బహుమతి 3000 రూపాయలు, ఐదవ బహుమతి 2000 రూపాయలు, 6 నుండి 10 ర్యాంకులు వరకు 1500 రూపాయలు మరియు 20 మంది విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున బహుమతి ప్రధానం తో పాటుగా మెడల్, మెమెంటో, ప్రశంసా పత్రం అందచేయడం జరుగుతుంది. దీంతో పాటు లెవల్–2 పరీక్షల్లో 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాలలో 10 శాతం నుండి 100 శాతం వరకు ఫీజు రాయితీలు ఇవ్వడం జరుగుతుందని కళాశాల ఫౌండర్ చైర్మన్ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారు చైర్మన్ శ్రీ ప్రశాంత రెడ్డి గారు తెలియజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కరీంనగర్ లోని ట్రినిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# మీరంతా తోడు ఉండగా మేము అనాధలం కాదు

**• అన్నదాత సుఖీభవ అని పేర్కొంటున్న ఉపాధ్యాయులు • ఆదరించి అన్నం పెట్టినందుకు ఓరియంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్డీవో**



**మంచిర్యాల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ చిన్నారులకు ఎంతోమంది అన్నదాతలు ఉండగా వీరు అనాథలు కారని అంటున్నారు ఉపాధ్యాయులు. ఆకలేస్తే అన్నం పెట్టండి అనగానే మేము ఉన్నామంటూ ముందుకు వచ్చే ఓరియంట్ సిమెంట్ అధికారులు దయాగుణం, జాలిగుణం ఉన్నవారు వీరు. నిరుపేదలను ఆదరించి అన్నం పెడితే తథాస్తు దేవతలు దీవిస్తారని అంటుంటారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి డివిజన్లోని రాంజీ గోండు అనాధ నిలయంలో రెండు లక్షల అరవై వేల విలువగల భోజన సరుకులను బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ చేతుల మీదుగా ఓరియంట్ సిమెంట్ దేవాపూర్ యూనిట్ బాలగిరిధర్ ఆధ్వర్యంలో అనాధ విద్యార్థులకు అందజేశారు. ఒక సంవత్సరానికి సరిపడ సామాగ్రిని అందించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ ప్రసంగిస్తూ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం అధికారులు అనాధ పిల్లలకు చేసిన ఆర్థిక సహాయం ఎంతో గొప్పదని అన్నారు. ఇదే కాకుండా మారుమూల గిరిజన ప్రాంతాలలో కూడా గిరిజనులకు సేవలు అందిస్తున్నారని మరి ఎంతోమంది నిరుపేదలకు ఆర్థిక సాయం అందించడంలో కర్మాగారం అధికారులు ఎప్పుడు ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజి ఎం హెచ్ ఆర్ ఉమాశంకర్, లైజనింగ్ ఆఫీసర్ తిరుపతి, వెల్ఫేర్ ఆఫీసర్ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్యానికి పెద్దపీట

**• మహాత్మ జ్యోతి బాయ్ పూలే పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి • చిన్నారులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే దొంతి • ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలి • తీరనున్న అద్దె భవనాల సమస్య • త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్‌కు శంకుస్థాపన**








**నర్సంపేట, డిసెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** త్వరలో గురుకులాలకు అద్దె భవనాల సమస్యను నిర్మూలిస్తామని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాయ్ పూలే గురుకుల విద్యాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో చర్చ గోస్ట్ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం మిస్ చార్జీలు,కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచి ఇవ్వడం జరుగుతుందని,గత 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చార్జీలనే నిన్నటి వరకు సాగించారని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థినీ విద్యార్థులకు పుష్టికరమైన భోజనం అందించే పరిస్థితి లేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల విద్య పట్ల చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సేవలందిస్తున్నామని అద్దె భవనంలో నిర్వహిస్తున్న, గురుకులాలను శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు తిలకించి విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ మంగ,స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, శీలం రాంబాబు,పిఎస్ఎస్సి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**- ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 272 మంది నూతనంగా వివాహం చేసుకున్న వారి తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, చైర్మన్లు,ఆరు మండలాల తహసీల్దార్లు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, పాల్గొన్నారు.

